



RNI: APTEL/2010/36742

# న్యూస్ వార్
వార్తా పత్రిక




నల్లగొండ | epaper.news war.com | మంగళవారం 25 ఆగస్టు 2026 | సంపుటి :16 సంచిక :135 | ఎడిటర్: కృష్ణారావు నటవ | పేజీలు : 4 , వెల.2.00



సీఎం విజయ్ సంచలన ప్రకటన..

## పొంగల్ నుంచి ఉచితంగా గ్యాస్ సిలిండర్లు..

తమిళనాడు అసెంబ్లీ వేదికగా మహిళలపై ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ వరాల జల్లు కురిపించారు. ఎన్నికల హామీ మేరకు ఇవాళ (సోమవారం) శాసనసభ సాక్షిగా పలు సంక్షేమ పథకాలను ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా అర్హులైన ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు ఉచిత ఎల్‌పీజీ సిలిండర్లు అందించనున్నట్లు సీఎం విజయ్ ప్రకటించారు. 'అన్నపూర్ణి సూపర్ సిక్స్' పథకం కింద దీనిని అమలు చేయనున్నట్లు సీఎం విజయ్ పేర్కొన్నారు. లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో నగదు నేరుగా జమ అయ్యేలా పథకాన్ని అమలు చేయనున్నట్లు వెల్లడించారు.

2




ఇస్రోను మోదీ సర్కార్

## బలహీనపరుస్తోంది .. జైరామ్ రమేష్ సంచలన ఆరోపణలు..

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో భవితవ్యంపై రాజకీయ దుమారం మొదలైంది. ఇస్రోను మోదీ సర్కారు బలహీనపరుస్తోందని కాంగ్రెస్ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యుడు జైరామ్ రమేష్ ఆరోపించారు. ఆరు దశాబ్దాలుగా ఇస్రో నిర్మించుకున్న సామర్థ్యాలను ప్రైవేట్ సంస్థలకు బదిలీ చేసే ప్రయత్నం జరుగుతోందని ఆయన విమర్శించారు. ఇస్రో భవిష్యత్ పాత్రకు సంబంధించి ఇటీవల వెలువడిన వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయని జైరామ్ రమేష్ పేర్కొన్నారు.

2



కావేరీ వివాదంపై సుప్రీంకోర్టులో

## విచారణ.. తమిళనాడుకు కీలక సూచన..

కర్ణాటక-తమిళనాడు రాష్ట్రాల మధ్య కొనసాగుతున్న కావేరీ జల వివాదంపై సుప్రీంకోర్టు సోమవారం కీలక సూచనలు చేసింది. కర్ణాటక నుంచి తమకు రావాల్సిన కావేరీ నీటి వాటా సక్రమంగా అందడం లేదంటూ తమిళనాడు ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది.

22ఎపై కొత్త కథలు అల్లి ప్రజలను

# భయపెడుతున్న ప్రతిపక్షాలు

- గతంలో రిలాక్స్ ఇచ్చిన వాటికి క్లియరెన్స్ ఇచ్చాం
- నిజమైన (జెన్యూన్‌గా) వాటిలో 98 శాతం రిజిస్ట్రేషన్ చేశాం
- చేయలేనివి చేయలేమని తేల్చి చెప్పాం
- టోల్ ఫ్రీ నంబర్‌కు 1,162 కాల్స్
- దొంగ జీవోలతో రిజిస్ట్రేషన్ చేసుకోవడం సాధ్యం కాదు
- సిఎస్7, సిఎస్ 14పై దశాబ్దాలుగా వివాదాలు
- రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

వివరాలు 2లో..



హైదరాబాద్‌లో 22ఎపై అబద్ధాలు ప్రచారం చేస్తున్నాయంటూ ప్రతిపక్షాలపై తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నిప్పులు చెరిగారు. సోమవారం హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ.. 22ఏపై కొత్త కథలు అల్లి ప్రజలను భయపెడుతున్నాయని ఆయా పార్టీలపై మండిపడ్డారు. గతంలో రిలాక్స్ ఇచ్చిన వాటికి క్లియరెన్స్ ఇచ్చామని తెలిపారు. నిజమైన (జెన్యూన్‌గా) వాటిలో 98 శాతం రిజిస్ట్రేషన్ చేశామన్నారు. చేయలేనివి చేయలేమని తేల్చి చెప్పామని వివరించారు. అయితే టోల్ ఫ్రీ నంబర్ పని చేయడం లేదంటూ ప్రతిపక్షాలు చేస్తున్న వాదనను మంత్రి పొంగులేటి ఖండించారు. అందులో వాస్తవం లేదని చెప్పారు. ఇప్పటి వరకు ఈ టోల్ ఫ్రీ నంబర్‌కు 1,162 కాల్స్ వచ్చాయని పేర్కొన్నారు.




కొండా సురేఖ అంశం.. ఆ

## రిపోర్టు వచ్చాకే నిర్ణయం: మహేశ్ గౌడ్

2



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కొండా సుస్మిత వ్యాఖ్యలపై మంత్రి కొండా సురేఖ స్పందించిన తీరు ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో చర్చనీయాంశంగా మారింది. కొండా సురేఖపై చర్యలు తీసుకోవాలని పార్టీ నేతలు పట్టుబడుతున్న పరిస్థితి. ఈ నేపథ్యంలో సురేఖ అంశంపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ స్పందించారు. ఈరోజు(సోమవారం) కొండా సురేఖ అంశాన్ని క్రమశిక్షణ కమిటీ పరిశీలిస్తోందని చెప్పారు.



2

పాఠశాలల్లో ప్రాథమిక

## సౌకర్యాలు లేకుండా.. దేశాభివృద్ధి ఎలా సాధ్యం: అభిజీత్ దీప్కే

ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి దారుణంగా ఉందని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) కన్వీనర్ అభిజీత్ దీప్కే ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రాథమిక సౌకర్యాలు లేవన్నారు.

జాబ్ నోటిఫికేషన్లు నిల్.. లిక్కర్

## నోటిఫికేషన్లు మాత్రం ఫుల్: హరీశ్ రావు

తెలంగాణ ప్రభుత్వం కొత్తగా 121 రకాల మద్యం బ్రాండ్లకు నోటిఫికేషన్ ఇవ్వడంపై బీఆర్‌ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా స్పందించారు. రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు ఇవ్వకుండా.. మద్యం బ్రాండ్లకు మాత్రం నోటిఫికేషన్లు జారీ చేస్తున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. 'జాబ్ నోటిఫికేషన్లు నిల్.. లిక్కర్ నోటిఫికేషన్లు మాత్రం ఫుల్' అంటూ హరీశ్ రావు ఎద్దేవా చేశారు. యువత భవిష్యత్తుకు భరోసా కల్పించాల్సిన ప్రభుత్వం ఉద్యోగాల భర్తీపై దృష్టి పెట్టకుండా మద్యం వ్యాపారంపై ఎందుకు అంత ఆసక్తి చూపుతోందని ప్రశ్నించారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారని, వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు.




2

మంత్రి కొండా సురేఖ

## వ్యవహారంపై నివేదిక సిద్ధం చేసిన క్రమశిక్షణ కమిటీ

2





2

## పెద్దపల్లిలో ఉగ్ర లింకుల కలకలం.. ఎన్ఐఏ అదుపులో ఇంజినీరింగ్ విద్యార్థి

# సీఎం విజయ్ సంచలన ప్రకటన.. పొంగల్ నుంచి ఉచితంగా గ్యాస్ సిలిండర్లు..

చెన్నై: న్యూస్‌వార్ ప్రతినిధి

తమిళనాడు అసెంబ్లీ వేదికగా మహిళలపై ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ వరాల జల్లు కురిపించారు. ఎన్నికల హామీ మేరకు ఇవాళ (సోమవారం) శాసనసభ సాక్షిగా పలు సంక్షేమ పథకాలను ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా అర్హులైన ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు ఉచిత ఎల్‌పీజీ సిలిండర్లు అందించనున్నట్లు సీఎం విజయ్ ప్రకటించారు. 'అన్నపూర్ణి సూపర్ సిక్స్' పథకం కింద దీనిని అమలు చేయనున్నట్లు సీఎం విజయ్ పేర్కొన్నారు. లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో నగదు నేరుగా జమ అయ్యేలా పథకాన్ని అమలు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ ఉచిత ఎల్‌పీజీ సిలిండర్ల పథకాన్ని వచ్చే ఏడాది పొంగల్ పండుగ నుంచి అమలు చేయనున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. ఈ పథకం కింద సుమారు 1.30 కోట్ల కుటుంబాలకు లబ్ధి చేకూరనుంది. అలాగే రాష్ట్ర ఖజానాపై ఏడాదికి సుమారు రూ.4,000 కోట్ల వ్యయం పడనుంది. మహిళలు, ట్రాన్స్‌జెండర్ల కోసం ఉచిత బస్సు ప్రయాణాన్ని మరింత విస్తరిస్తూ 'వెట్రి పయన తిట్టం' పథకాన్నీ సీఎం విజయ్ ప్రకటించారు. ఈ పథకం ద్వారా ట్రాన్స్‌జెండర్లకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రకటించడంతో పాటు మహిళల కోసం దీని పరిధిని విస్తరించారు. ఇకపై ఎక్స్‌ప్రెస్, లిమిటెడ్ స్టాప్ సర్వీస్, డీలక్స్ సర్వీసుల బస్సుల్లోనూ మ హిళలు, ట్రాన్స్‌జెండర్లు ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించనున్నారు. ఉచిత ప్రయాణం పొందేందుకు ఆదాయ పరిమితి, ప్రయాణాల సంఖ్యపై ఎలాంటి నిబంధనలు ఉండవని సీఎం స్పష్టం చేశారు. కాగా, గాంధీ జయంతి రోజైన అక్టోబర్ 2 నుంచి ఈ పథకం అమల్లోకి రానుందని తెలిపారు. అలాగే, అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ మరో సంచలన నిర్ణయం ప్రకటించారు. చెన్నై శివార్లలోని పరందూర్‌లో రెండో విమానాశ్రయం నిర్మించాలన్న ప్రతిపాదనను తమ ప్రభుత్వం విరమించుకుంటున్నట్లు తెలిపారు. విమానాశ్రయాన్ని వ్యతిరేకిస్తూ ఆందోళనలు చేస్తున్న వారికి తన మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. 'పరందూర్ విమానాశ్రయ ప్రాజెక్టును విరమించుకుంటున్నాం. ప్రతిపాదిత విమానాశ్రయానికి వ్యతిరేకంగా పోరాడుతున్న నిరసనకారులకు నేను అండగా ఉంటా' అని విజయ్ పేర్కొన్నారు.

# ఇస్రోను మోదీ సర్కార్ బలహీనపరుస్తోంది.. జైరామ్ రమేష్ సంచలన ఆరోపణలు..

ఇంటర్నెట్ డెస్క్: న్యూస్‌వార్ ప్రతినిధి

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో భవితవ్యంపై రాజకీయ దుమారం మొదలైంది. ఇస్రోను మోదీ సర్కారు బలహీనపరుస్తోందని కాంగ్రెస్ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యుడు జైరామ్ రమేష్ ఆరోపించారు. ఆరు దశాబ్దాలుగా ఇస్రో నిర్మించుకున్న సామర్థ్యాలను ప్రైవేట్ సంస్థలకు బదిలీ చేసే ప్రయత్నం జరుగుతోందని ఆయన విమర్శించారు. ఇస్రో భవిష్యత్ పాత్రకు సంబంధించి ఇటీవల వెలువడిన వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయని జైరామ్ రమేష్ పేర్కొన్నారు. రాకెట్ల తయారీ, ప్రయోగ వాహనాల ఉత్పత్తిలో ఇస్రో పాత్రను గణనీయంగా తగ్గించి, ప్రైవేట్ సంస్థలకు ఎక్కువ బాధ్యతలు అప్పగించే దిశగా ప్రభుత్వం వెళ్తోందని ఆయన ఆరోపించారు. శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణుల కృషితో ఇస్రో ఆరు దశాబ్దాలుగా అభివృద్ధి చేసుకున్న సామర్థ్యాలను, మౌలిక వసతులను ప్రైవేట్ రంగానికి అప్పగించడం సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రైవేట్ అంతరిక్ష సంస్థల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ప్రపంచ స్థాయి ప్రతిభను భారత్‌కు ఆకర్షించేలా బలమైన అంతరిక్ష పర్యావరణ వ్యవస్థను నిర్మించాలని పిలుపునిచ్చారు . అంతరిక్ష రంగంలో ప్రైవేట్ సంస్థల భాగస్వామ్యాన్ని పెంచడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. ఇస్రో క్రమంగా ప్రయోగ వాహనాల తయారీ, సాధారణ ఉపగ్రహాల తయారీ నుంచి దూరమవుతున్నట్టు విశ్లేషణలు వినిపిస్తున్నాయి.

# కావేరీ వివాదంపై సుప్రీంకోర్టులో విచారణ.. తమిళనాడుకు కీలక సూచన..

ఇంటర్నెట్ డెస్క్: న్యూస్‌వార్ ప్రతినిధి

కర్ణాటక-తమిళనాడు రాష్ట్రాల మధ్య కొనసాగుతున్న కావేరీ జల వివాదంపై సుప్రీంకోర్టు సోమవారం కీలక సూచనలు చేసింది. కర్ణాటక నుంచి తమకు రావాల్సిన కావేరీ నీటి వాటా సక్రమంగా అందడం లేదంటూ తమిళనాడు ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఈ సమస్యపై ముందుగా కావేరీ జల నిర్వహణ ప్రాధికార సంస్థ (జఔపీూ)ను ఆశ్రయించాలని తమిళనాడుకు సుప్రీంకోర్టు సూచించింది. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాతో కూడిన ధర్మాసనం తమిళనాడు దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించింది. కర్ణాటక నుంచి తమకు దామాషా ప్రకారం రావాల్సిన నీరు విడుదల కావడం లేదని తమిళనాడు తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన సుప్రీంకోర్టు.. నీటి పంపిణీ, విడుదలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు ఏర్పాటు చేసిన కావేరీ జల నిర్వహణ ప్రాధికార సంస్థను ముందుగా ఆశ్రయించాలని తమిళనాడుకు సూచించింది. వర్షాభావం కారణంగా నీటి నిల్వలు తగ్గాయని కర్ణాటక చెబుతోంది. అయినా తమకు రావాల్సిన న్యాయమైన వాటా నీటిని విడుదల చేయాలని తమిళనాడు పట్టుపడుతోంది. ఈ విషయమై సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అయితే సీడబ్ల్యూఎమ్ఏ ద్వారానే ఈ వివాదాన్ని పరిష్కరించుకోవాలని సుప్రీంకోర్టు సూచించింది. సాంకేతిక లెక్కింపులు, నీటి నిల్వల ఆధారంగా సీడబ్ల్యూఎమ్ఏ తుది నిర్ణయం తీసుకోవాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది.

# జాబ్ నోటిఫికేషన్లు నిల్.. లిక్కర్ నోటిఫికేషన్లు మాత్రం ఫుల్: హరీశ్ రావు

హైదరాబాద్:

తెలంగాణ ప్రభుత్వం కొత్తగా 121 రకాల మద్యం బ్రాండ్లకు నోటిఫికేషన్ ఇవ్వడంపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా స్పందించారు. రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు ఇవ్వకుండా.. మద్యం బ్రాండ్లకు మాత్రం నోటిఫికేషన్లు జారీ చేస్తున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. 'జాబ్ నోటిఫికేషన్లు నిల్.. లిక్కర్ నోటిఫికేషన్లు మాత్రం ఫుల్' అంటూ హరీశ్ రావు ఎద్దేవా చేశారు. యువత భవిష్యత్తుకు భరోసా కల్పించాల్సిన ప్రభుత్వం ఉద్యోగాల భర్తీపై దృష్టి పెట్టకుండా మద్యం వ్యాపారంపై ఎందుకు అంత ఆసక్తి చూపుతోందని ప్రశ్నించారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారని, వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని హరీశ్ రావు పేర్కొన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం లిక్కర్ అమ్మకాలపైనే ఎక్కువ శ్రద్ధ చూపుతోందని ఆయన ఆరోపించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ప్రభుత్వ తీరుపై విమర్శలు చేశారు.

# 22ఎపై కొత్త కథలు అల్లి ప్రజలను భయపెడుతున్న ప్రతిపక్షాలు

**గతంలో రిలాక్స్ ఇచ్చిన వాటికి క్లియరెన్స్ ఇచ్చాం**

**నిజమైన (జెన్యూన్‌గా) వాటిలో 98 శాతం రిజిస్ట్రేషన్ చేశాం**

**చేయలేనివి చేయలేమని తేల్చి చెప్పాం**

**టోల్ ఫ్రీ నంబర్‌కు 1,162 కాల్స్**

**దొంగ జీవోలతో రిజిస్ట్రేషన్ చేసుకోవడం సాధ్యం కాదు**

**సిఎస్7, సిఎస్ 14పై దశాబ్దాలుగా వివాదాలు**

**రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

హైదరాబాద్‌లో 22ఎపై అబద్ధాలు ప్రచారం చేస్తున్నాయంటూ ప్రతిపక్షాలపై తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నిప్పులు చెరిగారు. సోమవారం హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ.. 22ూాపై కొత్త కథలు అల్లి ప్రజలను భయపెడుతున్నాయని ఆయా పార్టీలపై మండిపడ్డారు. గతంలో రిలాక్స్ ఇచ్చిన వాటికి క్లియరెన్స్ ఇచ్చామని తెలిపారు. నిజమైన (జెన్యూన్‌గా) వాటిలో 98 శాతం రిజిస్ట్రేషన్ చేశామన్నారు. చేయలేనివి చేయలేమని తేల్చి చెప్పామని వివరించారు. అయితే టోల్ ఫ్రీ నంబర్ పని చేయడం లేదంటూ ప్రతిపక్షాలు చేస్తున్న వాదనను మంత్రి పొంగులేటి ఖండించారు. అందులో వాస్తవం లేదని చెప్పారు. ఇప్పటి వరకు ఈ టోల్ ఫ్రీ నంబర్‌కు 1,162




కాల్స్ వచ్చాయని పేర్కొన్నారు. అందులో రిపీటెడ్ కాల్స్ తొలగిస్తే.. 980 వచ్చాయన్నారు. వాటిలో 547 వ్యవసాయానికి అనుబంధమైనవి, 433 వ్యవసాయేతర కాల్స్ అని వివరించారు. రిజిస్ట్రేషన్ కాలేదని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కొందరు దొంగ జీవోలు, మెమోలు తెచ్చి రిజిస్ట్రేషన్ కోసం ఒత్తిడి చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. అలాంటివారిపై కేసులు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి దొంగ జీవోలతో రిజిస్ట్రేషన్ చేసుకోవడం సాధ్యం కాదని మంత్రి పొంగులేటి కుండ బద్దలు కొట్టారు. సిఎస్7, సిఎస్ 14పై దశాబ్దాలుగా వివాదాలు ఉన్నాయని గుర్తు చేశారు. తెర ముందు సామాన్యులను పెట్టి వెనక తమ ఎజెండాను అమలు చేస్తున్నారని అన్నారు. వివాదాస్పద భూములు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పలువురు చూస్తున్నారని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో ఖరీదైన కార్లు తీసుకుని సిఎస్7, సిఎస్14 భూములు రిజిస్ట్రేషన్ చేశారని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఆ విషయాన్ని లేవనెత్తడంతో వివాదంలో పడ్డాయని వివరించారు. ఆ 811 ఎకరాల భూములపై విచారణకు సిద్ధమా? అని ప్రతిపక్షాలను ఆయన సూటిగా ప్రశ్నించారు. సర్వే నంబర్ 403లో సీఎం రేవంత్ రెడ్డి నివాసం ఉంటుందని అన్నారు. ఆ సర్వేలో 1,288 ఎకరాలు ఉండగా రెండు ప్లాట్లు మాత్రమే నిషేధిత జాబితాలో ఉన్నాయని చెప్పారు. అధికారులు చేసిన తప్పిదం వల్ల ఆ సర్వే మొత్తం నిషేధిత జాబితాలోకి వెళ్లితే సరిచేశామని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వివరించారు.

# పాఠశాలల్లో ప్రాథమిక సౌకర్యాలు లేకుండా.. దేశాభివృద్ధి ఎలా సాధ్యం: అభిజీత్ దీప్కే

న్యూఢిల్లీ, న్యూస్‌వార్ ప్రతినిధి

ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి దారుణంగా ఉందని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) కన్వీనర్ అభిజీత్ దీప్కే ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రాథమిక సౌకర్యాలు లేవన్నారు. ఈ నేపథ్యంలో దేశాభివృద్ధి ఎలా సాధ్యమవుతుంది? అని ఆయన సందేహం వ్యక్తం చేశారు. ప్రజా విద్యను ప్రాధాన్యతగా తీసుకొని పాఠశాలలను మెరుగుపరచాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ మేరకు సోమవారం కేంద్ర విద్యా శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషికి సీజేపీ కన్వీనర్ అభిజీత్ దీప్కే లేఖ రాశారు. ఈ సమస్యను పరిష్కరించే ముందు ప్రస్తుతం ఉన్న పరిస్థితులపై సమాచారం అందుబాటులో ఉంచాలని కేంద్రాన్ని ఆయన కోరారు. అందుకు సంబంధించిన వివరాలను విద్యశాఖ బహిరంగ పర్చాలని విజ్ఞప్తి చేశారు. గత ఐదేళ్లలో ఎన్ని ప్రభుత్వ పాఠశాలలు పునరుద్ధరించబడ్డాయని ఆయన ప్రశ్నించారు. ప్రస్తుతం ఎన్నింటికి మరమ్మతులు లేదా పూర్తి పునర్నిర్మాణం అవసరం ఉందో వివరించాలని ఆ లేఖలో స్పష్టం చేశారు. అలాగే ప్రస్తుతం ఎన్ని ఉపాధ్యాయ పోస్టులు మంజూరు చేశారు. వాటిలో ఎన్ని భర్తీ అయ్యాయి? ఇంకా ఎన్ని ఖాళీగా ఉన్నాయో వెల్లడించాలని కోరారు. గత ఐదేళ్లలో ప్రభుత్వ పాఠశాలలకు ఎన్ని నిధులు కేటాయించారు? అందులో ఎంత ఖర్చు చేశారు? కూడా తెలపాలని అన్నారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించేందుకు ఇంకా ఎన్ని అదనపు ప్రభుత్వ పాఠశాలలు అవసరం? అవుతాయో కూడా చెప్పాలని కేంద్ర విద్యా శాఖ మంత్రిని కోరారు. బోధనతో పాటు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు ఇంకా ఇతర ఏఏ విధులు, బాధ్యతలు అప్పగించారో కూడా చెప్పాలని కేంద్రాన్ని అభిజీత్ దీప్కే పేర్కొన్నారు. ప్రస్తుతం ఎన్ని ప్రభుత్వ పాఠశాలలకు కంప్యూటర్లు, డిజిటల్ లెర్నింగ్ సౌకర్యాలు, శుభ్రంగా పని చేసే టాయిలెట్లు, సరైన క్రీడా సౌకర్యాలతోపాటు పరికరాలు ఉన్నాయో కూడా వివరించాలని కేంద్ర మంత్రికి రాసిన లేఖ లో స్పష్టం చేశారు. అయితే ఈ లేఖ తాను రాజకీయం కోసం కాదని.. ఇది విద్యార్థుల భవిష్యత్తు గురించి రాసిన లేఖ అంటూ కేంద్ర విద్యా మంత్రి ప్రహ్లాద్ జోషికి అభిజీత్ దీప్కే స్పష్టం చేశారు.

# కొండా సురేఖ అంశం.. ఆ రిపోర్టు వచ్చాకే నిర్ణయం: మహేశ్ గౌడ్

మెదక్, ఎ న్యూస్‌వార్ ప్రతినిధి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కొండా సుస్మిత వ్యాఖ్యలపై మంత్రి కొండా సురేఖ స్పందించిన తీరు ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో చర్చనీయాంశంగా మారింది. కొండా సురేఖపై చర్యలు తీసుకోవాలని పార్టీ నేతలు పట్టుబడుతున్న పరిస్థితి. ఈ నేపథ్యంలో సురేఖ అంశంపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ స్పందించారు. ఈరోజు(సోమవారం) మెదక్ హౌసింగ్ బోర్డులోని వినాయక ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ఉమ్మడి మెదక్ జిల్లా్రూాజ సమావేశంలో టీపీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. కొండా సురేఖ అంశాన్ని క్రమశిక్షణ కమిటీ పరిశీలిస్తోందని చెప్పారు. ఇప్పటికే ప్రిలిమినరీ రిపోర్ట్‌ను ూా×జజ,్రూాజజకి అందజేశామని.. డిటైల్డ్ రిపోర్ట్ వచ్చాక ూా×జజ పెద్దలు ఈ అంశంపై నిర్ణయం తీసుకుంటారని వెల్లడించారు. కాంగ్రెస్ పెద్ద పార్టీ కాబట్టి చెప్పుకునే స్వేచ్ఛ ఎక్కువ ఉంటుందని మహేశ్ తెలిపారు. స్వేచ్ఛ హద్దులు దాటితే క్రమశిక్షణ చర్యలు తప్పవని.. తనతో సహా అందరూ హద్దులో ఉంటే మంచిదన్నారు. ప్రతి కుటుంబంలో సమస్యలు ఉన్నట్టు కాంగ్రెస్ కుటుంబంలో కూడా ఉంటాయన్నారు. 'కష్టపడ్డ కాంగ్రెస్ కార్యకర్తకు న్యాయం జరుగుతుంది.. ఇది సీఎం మాట, నా మాట, మీనాక్షి నటరాజన్ మాట. ఎవ్వరికీ కూడా 100 శాతం న్యాయం చేయలేం.. నేను వాస్తవాలు మాట్లాడతా. 70 శాతం పదవులు పాత కాంగ్రెస్ నాయకులకే దక్కేలా అధిష్ఠానం హామీ ఇచ్చింది. ములుగులో మంత్రి సీతక్క పాత నాయకులకే పదవులు ఇచ్చారు' అని తెలిపారు. సోషల్ మీడియాలో దీ=ూ, దీబీ పార్టీలు కాంగ్రెస్ పార్టీపై దుష్ప్రచారం చేస్తున్నాయని మహేశ్ మండిపడ్డారు. సోషల్ మీడియాపై కేటీఆర్ ఆశలు పెట్టుకున్నారని.. కత్తి దూసినోడు కత్తికే చనిపోతాడు అన్నట్టు కేటీఆర్‌ను సోషల్ మీడియానే ఖతం చేస్తుందని వ్యాఖ్యానించారు. పదేళ్లు దీ=ూ చేసిన దోపిడీ, భూ దందా, అరాచక పాలనను ప్రజలు మర్చిపోలేదన్నారు. మల్లన్నసాగర్ కట్టేటప్పుడు ఎంతమందిపై కేసులు పెట్టి జైలుకి పంపారో జనాలు మర్చిపోలేదని తెలిపారు. ప్రధాని మోదీ ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో మెదక్ ఎంపీ రఘునందన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఉన్న ఉద్యోగాలు తీసేసిన ఘనత ప్రధాని మోదీది అంటూ విరుచుకుపడ్డారు. మోదీ హవా తగ్గిందని.. ఎప్పుడు ఎన్నికలు జరిగినా ఆయన ఇంటికి పోక తప్పదన్నారు. ప్రజలు 39 సీట్లు ఇచ్చి ప్రతిపక్ష హోదా ఇస్తే కేసీఆర్ ఫామ్ హౌస్‌కే పరిమితం అయ్యారని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలలో ప్రజాస్వామ్య తక్కువన్నారు.

# మంత్రి కొండా సురేఖ వ్యవహారంపై నివేదిక సిద్ధం చేసిన క్రమశిక్షణ కమిటీ

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

తెలంగాణ మంత్రి కొండా సురేఖ వ్యవహారంపై కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ నివేదిక సిద్ధం చేసింది. ఈ నివేదికను తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌కు ఈ కమిటీ ఇవ్వనుంది. ఈ క్రమంలోనే కొండా సురేఖపై చర్యలకు రంగం సిద్ధమైనట్లు సమాచారం. కొండా సురేఖతో పాటు మరో ఇద్దరి వ్యవహారంపై కఠిన నిర్ణయం తీసుకునేలా క్రమశిక్షణ కమిటీ సిఫారసు చేసినట్లు తెలుస్తోంది. ఈరోజు (సోమవారం) సాయంత్రం ఈ నివేదికను ఏఐసీసీకి మహేశ్ గౌడ్ పంపనున్నారు. ఆమె వివరణకు క్రమశిక్షణ కమిటీ సంతృప్తి వ్యక్తం చేయలేదని సమాచారం. కొండా సురేఖపై చర్యలు తీసుకోవాలని క్రమ శిక్షణ కమిటీ సిఫారసు చేసింది. సీఎం రేవంత్‌రెడ్డిపై ఆమె కూతురు సుస్మిత ఆరోపణలు చేస్తే సహజ న్యాయ సూత్రం ప్రకారం సురేఖ ఖండించాల్సి ఉందని.. కానీ అలా చేయలేదని ఈ కమి టీ అభిప్రాయపడింది. సీఎం రేవంత్‌రెడ్డి, ప్రభుత్వం, పార్టీపై ఎవరు తప్పుడు మాటలు మా ట్లాడినా తప్పనిసరిగా చర్యలు ఉండాల్సిందేనని ఈ కమిటీ స్పష్టం చేసింది. గతంలో కొండా సురేఖను కాపాడానని, ఇక తానేమీ చేయలేనని మహేశ్ గౌడ్ ఇటీవల స్పష్టం చేసిన విషయం తెలిసిందే.


**సీఎం రేవంత్‌రెడ్డితో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క భేటీ**

ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క భేటీ అయ్యారు. రాష్ట్రంలోని తాజా పరిణామాలపై ఇరువురు నేతలు ఈ సమావేశంలో చర్చిస్తున్నారు. ఇటీవల భట్టితో క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవి భేటీ అయ్యారు. కొండా సురేఖ అంశంపై సీఎం రేవంత్, భట్టి విక్రమార్క చర్చించనున్నట్లు సమాచారం.

# పెద్దపల్లిలో ఉగ్ర లింకుల కలకలం.. ఎన్ఐఏ అదుపులో ఇంజినీరింగ్ విద్యార్థి

పెద్దపల్లి,

పెద్దపల్లి జిల్లాలోని రామగుండంలో ఉగ్ర లింకులు కలకలం రేపాయి. అయోధ్య నగర్‌లో నేషనల్ ఇన్‌వెస్టిగేషన్ ఏజెన్సీ(ఎన్ఐఏ) తనిఖీల్లో ఈ విషయాలు బయటపడ్డాయి. ఈ క్రమంలో రామగుండానికి చెందిన ఇంజినీరింగ్ విద్యార్థి ముజామిల్ ఖాన్‌ను చీ×ూ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ముజామిల్ ఖాన్‌కు ఉగ్రవాద సంస్థలతో సంబంధాలు ఉన్నాయన్న అనుమానంతో అధికారులు విచారణ చేపట్టినట్లు సమాచారం. ప్రస్తుతం ముజామిల్‌ను ఎన్ఐఏ అధికారులు.. ఎన్‌టీపీసీ పోలీస్‌స్టేషన్‌కు తరలించి ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఉగ్రవాదులతో విద్యార్థికి ఎలాంటి లింకులు ఉన్నాయి, పరిచయాలు, ఉగ్రవాద సంస్థలతో సంబంధాలు తదితర అంశాలపై దర్యాప్తు కొనసాగుతున్నట్లు సమాచారం. మూడేళ్ల క్రితం కూడా కరీంనగర్‌లో ఉగ్రలింక్‌లు బయటపడిన విషయం తెలిసిందే. ఉగ్రవాదులతో సంబంధాలు ఉన్నాయంటూ జగిత్యాలకు చెందిన వ్యక్తిని ఎన్ఐఏ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఇప్పుడు తాజాగా మరోసారి రామగుండంలో ఇంజినీరింగ్ విద్యార్థిని ఎన్ఐఏ అధికారులు అదుపులోకి తీసుకుని విచారించడం, సోదాలు నిర్వహించడం సంచలనం రేపుతోంది.



న్యూస్ వార్ వార్తా పత్రిక

సంపాదకీయం...

# 'స్కూల్ ఠీక్ కరో' ఇక్కడ ఎప్పుడు?

సమస్య ఏమంటే అన్నీ అందరికీ తెలిసి కూడా ఏమీ చేయకపోవటం. ప్రభుత్వాలు చేయకపోవటానికి కారణం ప్రభుత్వ రంగ విద్యను బుద్ధి పూర్వకంగా బలహీనపరచి ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించటమనే బలమైన విమర్శ ఉండటం తెలిసిందే. మామూలుగానైతే ఒక ప్రజాస్వామిక వ్యవస్థలో, సంక్షేమ వ్యవస్థలో అట్లా జరగకూడ దు. కాని జరగటానికి రెండు కారణాలున్నాయన్నది విమర్శకుల అభిప్రాయం. ఒకటి, పార్టీలలోని పెద్దలు పలువురు స్వయంగా విద్యా వ్యాపారంలో ఉన్నందున, లేదా ఆ వ్యాపారుల నుంచి విరాళాలు అందుతున్నందు న, వారికి లాభం కలిగేందుకు ప్రభుత్వ స్కూళ్లను బలహీనపరుస్తున్నారన్నది. రెండు, పై తరగతుల వారి పిల్లలకు మంచి చదువులు లభించి వారు మంచి ఉద్యోగాలలోకి వెళ్లి, సాధారణ ప్రజల పిల్లలు మామూలు పనుల్లో తమ సేవలు చేయాలనే దురుద్దేశంతోనే ఈ పని ఒక ప్రణాళిక ప్రకారం చేస్తున్నారనేది. ప్రభుత్వసేవలను ఉపయోగించడం˜ాశ్రీంశీ =ముఃు – 'కొంద' పార్టీలో కొంచెమైఉండదేం కాక్రోచ్ జనతా పార్టీ (సిజెపి) ఈ నెల 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆరంభించిన 'స్కూల్ ఠీక్ కరో' కార్యక్రమం అనేక రాష్ట్రాలలో సంచలనం సృష్టించి మంచి ఫలితాలనివ్వటం కూడా కనిపిస్తున్నది. ఈ కార్యక్రమం తెలంగాణలో ఎప్పుడు కానున్నది? సిజెపి తమ కార్యవర్గం ఏర్పాటులో భాగంగా తెలంగాణ సహా దక్షిణాది అంతటికీ ఒక్క ఇంఛార్జ్‌ను నియమించింది. ఆ సంస్థ జాతీయ స్థాయి నాయకురాలు నేహా బోరా ఇక్కడ పర్యటించి వెళ్లారు. దీనంతటికి ముందు హైదరాబాద్‌కు చెందిన వేర్వేరు యూనివర్శిటీల విద్యార్థులు జంతర్ మంతర్ ఆందోళనలో పాల్గొన్నారు. వారితో సంబంధం లేకుండా కూడా కొందరు వెళ్లి వచ్చారు. యూనివర్శిటీల విద్యార్థులైతే ఒక ఫోన్ నంబర్ ప్రకటించి, ఎవరైనా సిజెపిలో చేరదలచుకుంటే మిస్డ్ కాల్ ఇవ్వవలసిందిగా కోరారు. ఇదంతా చెప్పటం ఎందుకంటే, సిజెపికి సంబంధించి రాష్ట్రంలో ఒక వాతావరణం అంటూ ఏర్పడుతున్నది. అటువంటి స్థితిలో 'స్కూల్ ఠీక్ కరో' కార్యక్రమం ఇక్కడ మొదలయ్యేది ఎప్పుడనే ప్రశ్న సహజంగానే కలుగుతుంది. ఇది త్వరగా మొదలు కావాలని కోరుకుంటున్న వారి సంఖ్య పెరుగుతున్నది కూడా. నిజానికి తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల పరిస్థితిని చర్చించుకోవలసిన అవసరం సిజెపి రంగ ప్రవేశంతోనే కలగవలసిన అవసరం ఎంత మాత్రం లేదు. ప్రభుత్వ పాఠశాలలు తగినన్ని లేకపోవటం, ఉన్నవి కూడా మూతపడుతుండటం, వేల సంఖ్యలో మరి కొన్ని మూసివేయగలమనే ప్రభుత్వ బాధ్యుల ప్రకటనలు, పాఠశాలల్లో కనీస వసతుల లేమి, టీచర్ల కొరత, పుస్తకాలూ, యూనిఫారాలూ సకాలంలో అందకపోవటం, తరగతి గదులు తగినన్ని లేకపోవటం, లైబ్రరీలూ, లేబరేటరీల అధ్వాన స్థితి, శిథిలావస్థలో భవనాలు, అధ్యాపకులకు తగు బోధనా నైపుణ్యాలు లేకపోవటం, నాసి రకం భోజనాలు ఇటువంటి పరిస్థితులలో డ్రాపవుట్లు గణనీయంగా ఉండటం, పైఅధికారులు పర్యవేక్షించకపోవటం వంటి సమస్యలు ఎప్పటి నుంచో ఉన్నవే, అందరికీ తెలిసినవే పొందడం సమస్య ఏమంటే అన్నీ అందరికీ తెలిసి కూడా ఏమీ చేయకపోవటం. ప్రభుత్వాలు చేయకపోవటానికి కారణం ప్రభుత్వ రంగ విద్యను బుద్ధి పూర్వకంగా బలహీనపరచి ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించటమనే బలమైన విమర్శ ఉండటం తెలిసిందే. మామూలుగానైతే ఒక ప్రజాస్వామిక వ్యవస్థలో, సంక్షేమ వ్యవస్థలో అట్లా జరగకూడదు. కాని జరగటానికి రెండు కారణాలున్నాయన్నది విమర్శకుల అభిప్రాయం. ఒకటి, పార్టీలలోని పెద్దలు పలువురు స్వయంగా విద్యా వ్యాపారంలో ఉన్నందున, లేదా ఆ వ్యాపారుల నుంచి విరాళాలు అందుతున్నందున, వారికి లాభం కలిగేందుకు ప్రభుత్వ స్కూళ్లను బలహీనపరుస్తున్నారన్నది. రెండు, పై తరగతుల వారి పిల్లలకు మంచి చదువులు లభించి వారు మంచి ఉద్యోగాలలోకి వెళ్లి, సాధారణ ప్రజల పిల్లలు మామూలు పనుల్లో తమ సేవలు చేయాలనే దురుద్దేశంతోనే ఈ పని ఒక ప్రణాళిక ప్రకారం చేస్తున్నారనేది. మాత్రం ఇదే. దశాబ్దాలు గడుస్తున్నా పైన పేర్కొన్న దృశ్యం యథాతథంగా కొనసాగుతూనే ఉంది. ఇవన్నీ మాట్లాడుకున్న మీదట ఇప్పుడొక ముఖ్యమైన ప్రశ్న వేసుకోవాలి. పరిస్థితి ఈ విధంగా ఉన్నప్పుడు అది మారటం కోసం ఇక్కడి వేర్వేరు వర్గాలు చేస్తూ వస్తున్నదేమిటి? ఇప్పుడు ఉన్నట్లుండి ఒక కాక్రోచ్ జనతా పార్టీ ఆవిర్భావం కోసం ఎదురు చూడటం నిజంగా అవసరమా? ఇంతకు ముందు ఉమ్మడి రాష్ట్రంలో గాని, ఇపుడు తెలంగాణలో గాని అనేక విద్యార్థి సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు, పేరెంట్స్ కమిటీలు, విద్యా పరిరక్షణ సంస్థలు, యువజన సంఘా లు, మేధావుల బృందాలు, పేదల కోసం అంకితమయామనే వామపక్షాల అనుబంధ సంఘాలు కలిపి అసంఖ్యాకంగా ఉన్నాయి. ప్రభుత్వ పాఠశాలల స్థితిగతులేమిటో వీరందరికీ తెలుసు. అందువల్ల సాధారణ ప్రజలకు కలుగుతున్న నష్టాలు కూడా తెలిసినవే. కాని చేస్తున్నదేమిటి? రాజకీయవార్తలు మరియు విశ్లేషణలను అనుసరించడం ఇదిగాక మరి కొందరి గురించి మాట్లాడుకోవాలి. పైన చెప్పుకున్న వేర్వేరు సంఘాలలో బడుగు బలహీన వర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు ప్రత్యేకంగా చాటి చెప్పుకునేవి కూడా ఉన్నాయి. అవే వర్గాలకు చెందిన మంత్రులు, ఎంఎల్ఎలు, ఎంపిలు, స్థానిక సంస్థలకు ఎన్నికయ్యే బాధ్యులున్నారు. ఈ వర్గాలకు చెందిన పాఠశాల ఉపాధ్యాయులు, కాలేజీ లెక్చరర్లు, యూనివర్శిటీల ప్రొఫెసర్లున్నారు. అందరినీ కలిపితే వేలకు వేలుంటారు. కొన్ని లక్షలున్నా ఆశ్చర్యమక్కర లేదు. వీరంతా చేస్తున్నదేమిటి? తమ వర్గాలకు చెందిన గ్రామీణ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఇన్నిన్ని సమస్యలను ఎదుర్కొంటున్నప్పుడు వీరికి ఎటువంటి బాధ్యత ఉండనక్కర లేదా? ఎంతసేపూ తమ జీతభత్యాలు, పే కమిషన్లు, ప్రమోషన్లు, బదిలీలు, ఇతర సౌకర్యాల గురించిన మాటలు, సమ్మెలు, ధర్నాలకు మాత్రమే పరిమితం కావాలా? తాము స్వయంగా పాఠాలు చెప్తున్న పాఠశాలల పరిస్థితి గురించి వారు ఎప్పుడైనా తమ కాన్ఫరెన్స్‌లలో మాట్లాడటం, ప్రభుత్వానికి ఇచ్చే విజ్ఞాపన పత్రాలలో పేర్కొనటం జరిగిందేమో తెలియదు. ఆ పని చేస్తే అది క్రమశిక్షణకు విరుద్ధమవుతుందేమో కూడా తెలియదు. మనకు కనిపిస్తున్నది మాత్రం వీరు ఇటువంటి విషయాల పట్ల ఎటువంటి ఆసక్తి చూపకపోటం. ఎందుకీ కపట ధోరణి? వీరితో పాటు పైన పేర్కొన్న వివిధ వర్గాలన్నింటి దారుణ వైఫల్యం, దశాబ్దాల వైఫల్యం కారణంగానే ఇప్పుడు అకస్మాత్తుగా కాక్రోచ్ జనతా పార్టీ పేరిట ఒక తోకచుక్క దూసుకు రావలసిన పరిస్థితి ఏర్పడింది. వీరందరి ఉమ్మడి వైఫల్యాలు సృష్టించిన శూన్యంలోకి అది ప్రవేశిస్తున్నది. ఆ సంస్థ నిర్వాహకులంతా సామాన్యమైన యువతీ యువకులు. ఎటువంటి రాజకీయ, లేదా ఉద్యమ నేపథ్యాలు లేనివారు. ఒకరిద్దరు తప్ప. నీట్ ప్రశ్న పత్రం లీక్ విషయమై జరిగిన ఆందోళన విజయంతమైన వెనుక, వారి దృష్టి అకస్మాత్తుగా ప్రభుత్వ పాఠశాలల వైపు మళ్లగా, ఆగస్టు 15 నాడు ప్రారంభించిన 'స్కూల్ ఠీక్ కరో' ఆందోళనకు వస్తున్న స్పందనలు ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నాయి. అనగా, పరిస్థితులు అంత దారుణంగా ఉన్నాయి. ఇక్కడ అక్కడ అని గాక అన్ని రాష్ట్రాలలో. అందుకే ఎండుగడ్డికి అగ్గిపుల్ల అంటించినట్లు మారుతున్నది పరిస్థితి. ఆన్‌లైన్కోర్సులలో చేరడం చూస్తూ చూస్తూండగానే. మొదటి వారం రోజులలోనే ఇది కనిపిస్తున్నప్పుడు మునుముందు ఇంకా ఎట్లుండవచ్చునో అనిపిస్తున్నది. సిజెపి నిర్వాహకులు చెప్పింది తమ కార్యకర్తలు ప్రతి ప్రభుత్వ పాఠశాలకు వెళ్లి సర్వే చేయగలరని. ఒక వైపు ఆ పని జరుగుతుండగానే మరొక వైపున గల పరిణామాలను గమనించండి. జంతర్ మంతర్ ఆందోళనలో తమ ప్రాంతాల నుంచి వెళ్లి పాల్గొన్న యువతీ యువకులు, ఆ కార్యక్రమం వార్తలు చూసిన వారు, సిజెపి కార్యకర్తలు తమ గ్రామాలకు రాకముందే స్వయంగా చొరవ తీసుకుని తమ గ్రామాలలో స్కూళ్లను సర్వే చేస్తున్నారు. అంతకు మించిన విశేషం, చిన్న చిన్న పిల్లలు క్లాసుల నుంచి బయటకు తమంతట తామే వచ్చి పాఠశాల అధికారులను, ప్రభుత్వాధికారులను వసతుల గురించి, బోధనల గురించి తీవ్ర స్వరాలతో ప్రశ్నిస్తున్నారు. దానితో అవాక్కయిన ప్రధానోపాధ్యాయులు, ప్రభుత్వ అధికారులు సత్వర రీతిన దిద్దుబాటు చర్యలకు హామీలిస్తున్నారు. పలు చోట్ల పిల్లలతోపాటు వారి తలిదండ్రులు కూడా ముందుకు వస్తున్నారు. అంతిమమైన ప్రశ్న ఏమంటే, 'స్కూల్ ఠీక్ కరో' తెలంగాణ రాష్ట్రంలో ఎప్పుడు జరగనున్నది? పైన పేర్కొన్న వివిధ వర్గాల వారు ఆ పని తామే చొరవ తీసుకుని చేస్తారా? లేక స్వయంగా స్కూలు పిల్లలు ముందుకు రావాలా? లేక కాక్రోచ్ జనతా పార్టీ పూనుకుని కార్యాచరణకు దిగాలా? ఉత్తమమైన మార్గం ఏమంటే ఈ ఛప్పన్నారు సంఘాల వారు తమ సోమరితనాన్ని, మానుకోకున్నా కనీసం పక్కకు పెట్టాలి. సిజెపి శైలిలోనే క్షేత్ర స్థాయి సర్వేలు మొదలుపెట్టి అధికారులపై ఒత్తిడి సృష్టించాలి.

# సన్న వడ్లకు బోనస్‌లో కీలక మార్పులు

## ప్రభుత్వం నిర్దేశించిన 7 రకాలకే బోనస్

హైదరాబాద్,




తెలంగాణ ప్రభుత్వం సన్న వడ్లకు సంబంధించి క్వింటాకు 500 రూపాయల బోనస్ పథకంలో కీలక మార్పులు తీసుకొచ్చింది. అక్రమాలను అరికట్టి నిజమైన లబ్దిదారులకు మేలు చేయడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వ్యవసాయ శాఖ ప్రకటించింది. అయితే కొత్తగా విధించిన నిబంధనలు క్షేత్రస్థాయిలో రైతులకు తీవ్ర అయోమయాన్ని, ఆందోళనను కలిగిస్తున్నాయి. ఈ బోనస్ సొమ్ము అందాలంటే ప్రభుత్వం ప్రత్యేకంగా నిర్దేశించిన 7 రకాల సన్న వరి విత్తనాలను మాత్రమే సాగు చేసి ఉండాలి. అందులో ఆర్ఎస్ఆర్ 15048 (తెలంగాణ సోనా), కేఎన్ఎం 1638 (కూనారం వరి-2), జైశ్రీరామ్, కేఎన్ఎం 7715, బీపీటీ 5204 (సాంబమసూరు), హెచ్ఎంటీ సోనా, డబ్ల్యూజీఎల్-44 (సిద్ధి) రకాలు ఉన్నాయి. రైతులు తాము విత్తనాలు కొనుగోలు చేసిన దుకాణాలకు వెళ్లి ఆధార్ కార్డు, పట్టాదారు పాస్‌పుస్తకం, కొనుగోలు బిల్లు సమర్పించి సెప్టెంబర్ 10వ తేదీలోగా తమ పేర్లను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని అధికారులు ఆదేశించారు. నెల రోజుల కిందటే విత్తనాలు కొనుగోలు చేసినందున ఇప్పుడు పాత బిల్లులు దొరకక, దుకాణాల చుట్టూ తిరగలేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చాలాచోట్ల వ్యాపారుల వద్ద రికార్డులు లేకపోవడంతో వాగ్వాదాలు జరుగుతున్నాయి. మరోవైపు మార్కెట్లో లభించే ఇతర రకాల సన్న వరిని సాగు చేసిన రైతులు తమకు బోనస్ వర్తించకపోవడంపై నిరాశ వ్యక్తం చేస్తున్నారు. సొంతంగా విత్తనాలు ఉత్పత్తి చేసుకుని సాగు చేసిన రైతులు కూడా ఏ దుకాణంలో నమోదు చేసుకోవాలో తెలియక గందరగోళానికి గురయ్యారు. ఈ సమస్యపై స్పందించిన జిల్లా వ్యవసాయాధికారి మోహన్ రెడ్డి స్పష్టతనిచ్చారు. సొంత విత్తనాలు వాడిన రైతులు దుకాణాలకు వెళ్లాల్సిన అవసరం లేదని, స్థానిక వ్యవసాయ అధికారులకు సొంత డిక్లరేషన్ (÷ూ।–÷బిఅ।ఈజీసజీబితినీని) రాసి ఇస్తే సరిపోతుందని తెలిపారు. సెప్టెంబర్ 10 లోపు ఈ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. కామారెడ్డి జిల్లాలోనే దాదాపు 2.51 లక్షల ఎకరాల్లో సన్న రకాలు సాగవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిబంధనలను మరింత సులభతరం చేయాలని రైతాంగం కోరుతోంది.

# అనకాపల్లికి గోదావరి నీళ్లు తెప్పిస్తాం

## వచ్చే నెలలోనే నీటిని రప్పించి చెరువులు నింపుతాం

## అనకాపల్లి పర్యటనలో సిఎం చంద్రబాబు

అనకాపల్లి,

అనకాపల్లికి నీళ్లు తెచ్చే బాధ్యత తనది అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. త్వరలోనే అనకాపల్లి, విశాఖకు గోదావరి నీళ్లు తీసుకొస్తామని.. జిల్లాలో ప్రతి చెరువు, రిజర్వాయర్లను నింపుతామని వెల్లడించారు. సెప్టెంబర్ తొలి వారంలోనే అనకాపల్లికి నీళ్లు తెచ్చి చూపిస్తామని పేర్కొన్నారు. 'మేం చేస్తున్న పనులను అభినందిస్తే అదే పెద్ద కిక్' అని చెప్పుకొచ్చారు. జిల్లాలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన కొనసాగుతోంది. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సీఎం పాల్గొని ప్రసంగించారు. అనకాపల్లి అంటే బెల్లం ఒక్కటే కాదని.. ఇండస్ట్రియల్ ఏరియా అని అన్నారు. రాబోయే రోజుల్లో దేశంలోనే అనకాపల్లి జిల్లా నం.1 అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. మంచిపనులు చేస్తుంటే కొందరు అడ్డుకోవాలని చూస్తున్నారని సీఎం మండిపడ్డారు. విమర్శలు చేసేవారికి డేటా సెంటర్ అంటే తెలియదని విమర్శించారు. ఇప్పటి వరకు డేటా సెంటర్ ప్రారంభం కాలేదని, తాగడానికి నీళ్లు లేవంటూ దుష్ప్రచారం చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. డేటా సెంటర్ వస్తే లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయన్నారు. డేటా సెంటర్లతో ఆదాయం కూడా పెరుగుతుందని తెలిపారు. దేశంలో తొలిసారి క్వాంటం కంప్యూటర్ అమరావతికి వస్తోందన్నారు. విద్యార్థులకు ఇప్పటి నుంచే ఏఐ టెక్నాలజీ నేర్పాలని సూచించారు. ఏఐ నేర్చుకుంటే రాబోయే రోజుల్లో ప్రపంచాన్ని జయించవచ్చారు. భివృద్ధి అంటే పరిశ్రమలు, పెట్టుబడులు మాత్రమే కాదని.. పర్యావరణ పరిరక్షణ కూడా అభివృద్ధిలో భాగమే అని చంద్రబాబు అన్నారు. చెత్త నుంచి కంపోస్ట్, కరెంట్, గ్యాస్ ఉత్పత్తి చేస్తున్నామన్నారు. ప్రతి గ్రామం జీరో వేస్ట్ పంచాయతీగా తయారుకావాలని సూచించారు. ఆడబిడ్డల కోసం మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని, రాబోయే రోజుల్లో మూడు గ్యాస్ సిలిండర్ల డబ్బులను 4 నెలలకోసారి జమ చేస్తామన్నారు. ఇండక్షన్ స్టవ్‌లు పెట్టుకుంటే గ్యాస్‌తో కూడా అంత పని ఉండదని అన్నారు. ÷రిడ్డలి పార్టీ అరాచకాన్ని నమ్ముకుందని.. గత ఐదేళ్లు రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని సీఎం తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలు తీశారన్నారు. చాలాచోట్ల భూములను కబ్జా చేశారని ఆరోపించారు. వైసీపీ తప్పులను సరిదిద్దడానికి మూడేళ్లు పట్టిందన్నారు. విధ్వంసమైన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నామని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని చెప్పారు. ఆ÷ూఅలో ఎలాంటి అవకతవకలు జరగలేదని స్పష్టం చేశారు. ప్రజలు నిజాయితీగా ఉంటే తప్పుడు రాజకీయాలు చేసేవాళ్లు భయపడతారని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.

# నల్లమల సాగర్ కు కృష్ణా జలాలు.

ఉండవల్లి,

వెనుకబడిన, ఫ్లోరైడ్ భాదిత ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజల మూడు దశాబ్దాల కల వెలిగొండ ప్రాజెక్టును ఈనెల 31న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించనున్నారని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు చెప్పారు. ఈ ప్రాజెక్టు ఫేజ్- 1 ప్రారంభం ద్వారా 10.7 టిఎంసిల కృష్ణమ్మ జలాలను నల్లమల సాగర్ కు ప్రవహింపజేయబోతున్నామని ఆయన వివరించారు. వెలిగొండ నిర్వాసితులకు సంబంధించి మూడవ విడతగా శనివారం ఉదయం 250 కోట్ల రూపాయలను ముఖ్యమంత్రి పంపిణీ చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా సీఎం క్యాంప్ కార్యాలయం వద్ద రామానాయుడు మీడియాతో మాట్లాడారు. ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలకు ఉద్దేశించిన వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభంతో ఈ జిల్లాల ప్రజల దశ, దిశ మారబోతోందని ఆయన అన్నారు. 1996లో అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు వెలిగొండకు శ్రీకారం చుట్టారని, మళ్లీ ఆయనే, నేడు ముఖ్యమంత్రిగా వెలిగొండను ప్రారంభించబోతుండటం ఒక చరిత్రగా రామానాయుడు అభివర్ణించారు. ఈ ప్రాజెక్టు వల్ల 4.47 లక్షల ఎకరాలకు సాగు, 23 లక్షల మందికి త్రాగు నీరందుతుందని ఆయన చెప్పారు. అలాగే వెలిగొండ నిర్వాసితులకు మూడు దశల్లో కేవలం 40 రోజుల వ్యవధిలో 760 కోట్ల రూపాయలను అందజేయటం, నిర్వాసితుల పట్ల ముఖ్యమంత్రికి ఉన్న బాధ్యతకు, ఆదరాభిమానాలకు నిదర్శనం అన్నారు. వెలిగొండ కు భూములు ఇచ్చిన త్యాగాధనులకు పరిహారం ఇచ్చాకే, నీళ్ళు వదలాలని చంద్రబాబు చెప్పిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాగే ప్రతిష్టాత్మక పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు 2250 కోట్లు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాతే ఈ రెండేళ్లలో ఇచ్చిన సంగతి కూడా ఆయన తెలియజేశారు. మొత్తం మీద కూటమి ప్రభుత్వం వచ్చిన ఈ రెండేళ్ళలోనే, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్వాసితులకు 3 వేల కోట్లు పరిహారం అందజేశామన్నారు. వెలిగొండ ప్రాజెక్టు లో అర్హత ఉన్న ఆఖరి నిర్వాసితుడి వరకు న్యాయం చేస్తామని రామానాయుడు హామీ ఇచ్చారు. కాగా నాడు గొడ్డలి పార్టీ ప్రభుత్వ హయాంలో వెలిగొండ పనులు పూర్తవ్వకుండా, జగన్ జాతికి అంకితం చేసి ప్రకాశం జిల్లా ప్రజలను మోసం చేశాడన్నారు. ఎల్ నినో వంటి క్లిష్ట సమయం లో నల్లమల సాగర్ కు 10.7 టీఎంసీ ల కృష్ణా జలాలను తీసుకొస్తున్నా మంటే చంద్రబాబు ముందుచూపుకి, దార్శనికతకు నిదర్శనం అని అన్నారు. భవిష్యత్ లో వెలిగొండ నీళ్లతో ప్రకాశం జిల్లా సస్యశ్యామలం కాబోతోంది అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి నిమ్మల రామానాయుడు తో పాటు ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసుల రెడ్డి, ఎమ్మెల్యేలు కందుల నారాయణ రెడ్డి, ఉగ్రనరసింహారెడ్డి, అశోక్ రెడ్డి, యర్రగొండపాలెం టిడిపి ఇంఛార్జ్ ఎరిక్షన్ బాబు, వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులు పాల్గొన్నారు.

# 3 దశాబ్దాల వెలిగొండ కల సాకారం

## ఆగస్టు 31న వెలిగొండ ద్వారా నీళ్లు విడుదల

## మూడో విడతలో రూ.250 కోట్ల పరిహారం అందించిన సీఎం

## నిర్వాసితులకు చెక్కును అందజేసిన ముఖ్యమంత్రి

## 48 రోజుల్లో రూ.768 కోట్లు చెల్లించిన కూటమి ప్రభుత్వం

అమరావతి,

మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల ప్రజల 30 ఏళ్ల ఆకాంక్షలు నెరవేరేలా వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశ ప్రారంభం కానుంది. ఆగస్టు 31వ తేదీన వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశను ప్రారంభించి నీళ్లు విడుదల చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. క్యాంపు కార్యాలయంలో శుక్రవారం వెలిగొండ నిర్వాసితులకు మూడో విడతలో రూ.250 కోట్ల పరిహారం చెక్కును సీఎం చంద్రబాబు అందించారు. దీంతో ఇప్పటి వరకూ 6,206 నిర్వాసిత కుటుంబాలకు రూ.768 కోట్లను ప్రభుత్వం చెల్లించింది. మొదటి విడతలో 2,557 కుటుంబాలకు రూ.318 కోట్లు, రెండో విడతలో 1,622 కుటుంబాలకు రూ.200 కోట్లను ప్రభుత్వం చెల్లించింది. శుక్రవారం మూడో విడతగా 2,027 కుటుంబాలకు రూ.250 కోట్లు పరిహారాన్ని సీఎం చేతుల మీదుగా అందించారు. 48 రోజుల్లోనే నిర్వాసితులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.768 కోట్లను చెల్లించింది. నిర్వాసితులకు మరో రూ.132 కోట్లు మాత్రమే చెల్లించాల్సి ఉంది. వెలిగొండ ప్రాజెక్టు తొలిదశ ద్వారా మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల్లోని 1.19 లక్షల ఎకరాల ఆయకట్టుకు, 4 లక్షల మందికి తాగునీరు అందనుంది. వెలిగొండ నిర్వాసితులతో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. "ఆయా జిల్లాల ప్రజల 30 ఏళ్ల కలను సుసాధ్యం చేసి చూపించాం. సీఎంగా 1995లో ఆ ప్రాంతానికి వెళ్లినప్పుడు రైతులు సాగు, తాగునీరు ఇవ్వాలని కోరారు. 1996లో నేనే ప్రాజెక్టుకు రూపకల్పన చేసి శంకుస్థాపన చేసి... 2026లో ప్రారంభిస్తున్నాను. వెలిగొండ ప్రాజెక్టు తొలిదశ పూర్తి చేసి ఇప్పుడు ప్రారంభించేలా రెండేళ్లలో రూ.2,250 కోట్లు ఖర్చు చేశాం. నాడు ఎన్టీఆర్ శంకుస్థాపన చేసిన వివిధ ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రారంభించటం నా అదృష్టం. ఈ ఏడాది ఎల్ నినో కారణంగా 50 శాతం లోటు వర్షపాతం ఉంది. శ్రీశైలం, నాగార్జున సాగర్‌లకు నీళ్లు రాలేదు. చాలా పొదుపుగా నీటిని వినియోగించుకోవాల్సి ఉంది. ఇబ్బందులు ఉన్నా ఎట్టి పరిస్థితుల్లోనూ వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి నీరు ఇవ్వాలని సంకల్పించుకున్నాం. 2021లోనే దీనిని పూర్తి చేసి నీరివ్వాల్సి ఉన్నా గత పాలకులు చేసిన డ్రామాలతో అది సాధ్యం కాలేదు. పోలవరం పూర్తి చేసి కృష్ణాడెల్టాకు, శ్రీశైలంలో నీరు పొదుపు చేసి ప్రకాశం, నెల్లూరు, కడప, రాయలసీమ ప్రాంతానికి నీరు ఇవ్వొచ్చు. గంగా-గోదావరి- కావేరి అనుసంధానించాలని సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో ప్రతిపాదించాను. ఐదు నదులను అనుసంధానిస్తే నాలుగు రాష్ట్రాల్లో సమస్యలు తీరిపోతాయి. దేశానికే నీటి సమస్య పరిష్కారమై నీటి భద్రత వస్తుంది. వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు మేలు జరిగేలా ప్రయత్నం చేస్తున్నాం. ఈ నెల 31 తేదీన వెలిగొండ ద్వారా నీళు విడుదల చేస్తాం. మార్కాపురం జిల్లాలో జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతీ ఇంటికి కుళాయి నీరు ఇస్తాం. సెప్టెంబరులోనే హార్టికల్చర్ హబ్‌కు ఫౌండేషన్ వేస్తాం. రామాయపట్నం పోర్టు ద్వారా రైతులు ఉద్యాన ఉత్పత్తుల్ని ఎగుమతి చేసుకునే అవకాశం ఉంటుంది. గత పాలకులు ఆర్థిక వ్యవస్థకు తీవ్ర నష్టం చేశారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సూపర్ సిక్స్ లాంటి పథకాలు అమలు చేస్తున్నాం. అభివృద్ధితో పాటు ప్రాజెక్టులు కూడా పూర్తి చేయాల్సి ఉంది. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయి. మంచి చేసే ప్రభుత్వాన్ని గుర్తించాలని ప్రజల్ని కోరుతున్నాను."అని ముఖ్యమంత్రి అన్నారు.

### పునరావాస ప్యాకేజీ పై నిర్వాసితుల సంతృప్తి

గత ప్రభుత్వం పరిహారం ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టిందని.. నాటి సీఎం ప్రకాశం జిల్లాకు వచ్చినప్పుడు పరిహారం అడుగుతామని నోటీసులు ఇచ్చి బయటకు రాకుండా చేశారని.. ప్రాజెక్టు కింద పొలాలను కోల్పోయినా కూటమి ప్రభుత్వం ఇచ్చిన పరిహారం సంతోషం కలిగించిందని వెలిగొండ నిర్వాసిత రైతు కాశిరెడ్డి అన్నారు. చంద్రబాబు చేతుల మీదుగా శంకుస్థాపన చేసిన ప్రాజెక్టును ఆయనే ఇప్పుడు ప్రారంభిస్తున్నారని.. తాము కలగా భావించిన ప్రాజెక్టు తమ కళ్ల ముందే సాకారమైందని..తమ ప్రాంతానికి సాగునీరు, తాగునీరు రావటం సంతోషంగా ఉందని నిర్వాసిత రైతు బోగెం శ్రీనివాసులు అన్నారు. తమకు పరిహారం పూర్తిగా అందించిందని.. కాలనీల్లో వసతుల కల్పన బాగుందని నిర్వాసితులకు ప్రభుత్వం అండగా నిలవటం సంతృప్తిగా ఉందని మహిళా నిర్వాసితురాలు ఉషమ్మ తెలిపారు. ఈ సమావేశంలో జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి, కనిగిరి ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి, ఎర్రగొండపాలెం ఇంచార్జి ఎరిక్షన్ బాబు, ఆర్ అండ్ ఆర్ కమిషనర్ ప్రశాంతి, వెలిగొండ నిర్వాసితులు పాల్గొన్నారు.

న్యూస్ వార్
వార్తా పత్రిక

# చండూరు చేనేతకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకొస్తా

## – నేషనల్ హ్యాండ్లూమ్ బ్రాండ్ అంబాసిడర్. మిస్ ఆసియా, రష్మీ ఠాకూర్

చండూరు ఆగస్టు 20 (న్యూస్ వార్)



చేనేతకు ప్రసిద్ధిగాంచిన చండూరు పట్టణంలో నేతన్నల వృత్తి నైపుణ్యాన్ని వీక్షించేందుకై నేషనల్ హ్యాండ్లూమ్ బ్రాండ్ అంబాసిడర్ మిస్ ఆసియా. కుమారి రష్మి ఠాకూర్ ఈరోజు చండూరు పట్టణానికి విచ్చేసిన ఆమెకు నేతన్నలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె నేత కార్మికుల



ఇండ్లకు వెళ్లి చీరల తయారీని ఆసక్తిగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆమె మాట్లాడుతూ. బ్రిటిష్ పార్లమెంట్ నిర్వహించబోయే ప్రత్యేక పార్లమెంటు సదస్సులో పాల్గొనేందుకు తనను ప్రత్యేకంగా ఆహ్వానించారని తాను ఆ సదస్సులో చండూరుకు చెందిన తేలియా రుమాల్ వస్త్రధారణతోనే పాల్గొంటానని తెలియజేశారు. అంతర్జాతీయ ర్యాంప్ వాక్ లో తాను ధరించిన ఇక్కత్ గౌను ఎంత ప్రత్యేకతను చాటిందో, అదే స్థాయిలో చండూర్ కు చెందిన తెలియా రుమల్ విశిష్టతను కూడ ప్రపంచానికి చాటి చెప్తానని ఆమె అన్నారు. పురాతన కాలం నుంచి ఉన్న మన సాంప్రదాయ చేనేత కళను భవిష్యత్ తరాలకు తప్పక అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలియజేశారు. హ్యాండ్లూమ్స్ డెవలప్మెంట్ కమిషనర్ ఎస్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ స్థానిక చేనేత కార్మికులకు కేంద్ర ప్రభుత్వం నుంచి అందాల్సిన ప్రభుత్వ పథకాలను అర్హులకు అందేలా తన స్థాయిలో తప్పక కృషి చేస్తానని పేర్కొన్నారు. చండూరు వాస్తవ్యులైన చిలుకూరి శ్రీనివాస్ తయారు చేయించే వస్త్రాలు తిరుమల తిరుపతి దేవస్థాన శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి అలంకరించడం మన చండూరు ప్రాంతానికి దక్కిన అతిపెద్ద గౌరవమని వారు హర్షం వ్యక్తం చేశారు . అనంతరం పద్మశ్రీ గజం అంజయ్య మాట్లాడుతూ చేనేత వృత్తిలో తాను జాతీయ స్థాయిలో పద్మశ్రీ అవార్డు అందుకున్నానని, నాతో పోటీగా చండూరు చేనేత కళాకారులు పద్మశ్రీకి పోటీ పడాలని కోరారు. చండూరు నుండి జాతీయ చేనేత అవార్డులు అందుకున్న చిలుకూరి శ్రీనివాస్ మరియు గంజి యాదగిరిని అభినందించారు. చండూర్ మున్సిపల్ చైర్మన్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ చండూరు లో తయారయ్యే ఇక్కత్ చీరల క్రెడిట్ మరొకరు వాడుకుంటున్నారని, చండూరు ఇక్కత్ ను ప్రత్యేకంగా గుర్తించాలని, భవిష్యతులో చేనేతల గురించి జరిగే ప్రతి కార్యక్రమాలకు తన సహకారం తప్పక ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం చైర్మన్ పున్న ధర్మేందర్, పద్మశాలి సంఘం అధ్యక్షులు గుర్రం బిక్షమయ్య, పులిపాటి ప్రసన్న, ట్రస్ట్ చైర్మన్ కోమటి వీరేశం, దేవాలయ చైర్మన్ రావిరాల నగేష్, కార్మిక సంఘం అధ్యక్షులు రాపోలు వెంకటేశం, సిపిఎస్ వ్యవస్థాపకులు రాపోలు ప్రభాకర్, యువజన సంఘం అధ్యక్షులు గంజి గంగాధర్, గంజి శ్రీనివాసులు, గంజి వెంకటేశం,గుంటి వెంకటేశం,చెరుపల్లి కృష్ణ,గంజి అశోక్ కుమార్,జు వెంకటేశం, ఏల శ్రీనివాసులు,తిరందాసు సుధా శ్రీనివాసులు,గుర్రం కవిత రాము, కందగట్ల భావనఋషి, కిరణ్, చిలుకూరి మణి, రవి మరియు చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# కెలోత్ తండాలో ఘనంగా తీజ్ ఉత్సవాలు

## – భాస్కర్ ఫౌండేషన్ తరపున ఉత్సవాల్లో పాల్గొన్న ఇ.ఎల్.వి. అశోక్





నారాయణపురం ఆగస్టు 24 (న్యూస్ వార్)

డాకుతండా గ్రామ పంచాయతీ పరిధిలోని కెలోత్ తండాలో తీజ్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఇ.ఎల్.వి భాస్కర్ ఫౌండేషన్ తరపున తండావాసులు నిర్వహిస్తున్న ఈ తీజ్ వేడుకల్లో ఇ.ఎల్.వి. అశోక్ పాల్గొని తండా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల సంప్రదాయాలు, సంస్కృతి, ఆచార వ్యవహారాలకు తీజ్ పండుగ ప్రత్యేకమైన గుర్తింపును కలిగి ఉందన్నారు. పాశ్చాత్య సంస్కృతి పెరుగుతున్న ఈ కాలంలో కాలంతో పాటు జీవనశైల్లో మార్పులు వచ్చినప్పటికిని తమ మూలాలను మర్చిపోకుండా తరతరాలుగా కొనసాగుతున్న ఇలాంటి సాంస్కృతిక సంప్రదాయాలను సామూహికంగా నిర్వహించుకుంటున్నందుకు తండావాసులను అభినందించారు. మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవడంతో పాటు, వాటిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత కూడ ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు.

# అధ్యాపకుల కోసం బాన్సువాడ విద్యార్థుల ధర్నా



కామారెడ్డి ఆగస్టు 24 (న్యూస్ వార్)

బాన్సువాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సివిక్స్ జువాలజీ సబ్జెక్టులకు సరైన బోధకులు లేరని విద్యార్థులు ఆందోళన దిగారు. కళాశాలలో అధ్యాపకులను నియమించాలంటూ కళాశాల నుంచి ఆర్డిఓ కార్యాలయం వరకు విద్యార్థులు ర్యాలీ నిర్వహించి ఆర్డిఓ రవీందర్ కు వినతి పత్రం అందజేశారు. గత ఏడాది కాలంగా సివిక్స్ జువాలజీ సబ్జెక్టులకు సరైన అధ్యాపకులు లేక ఇబ్బందులు పడుతున్నామని, సమస్యను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పరిష్కారిచలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సరైన బోధన లేక సివిక్స్లో అధిక సంఖ్యలో విద్యార్థులు ఫెయిల్ అవుతున్నారని తెలిపారు. వెంటనే అధ్యాపకులను నియమించి రెగ్యులర్గా తరగతులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో విద్యార్థుల సమస్యను పరిష్కరించడానికి సంబంధిత అధికారులతో మాట్లాడి అధ్యాపకులను ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

# బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూనియర్ సివిల్ జడ్జికి వీడ్కోలు సమావేశం

ఆగస్టు 24 (న్యూస్ వార్)

జూనియర్ సివిల్ జడ్జిగా విధులు నిర్వర్తిస్తున్న రాచర్ల శాలిని ఈరోజు సబ్ జడ్జిగా ప్రమోషన్ పొంది హైదరాబాద్ వెళ్తున్న సందర్భంలో చౌటుప్పల్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆమెకు ఘనంగా వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ వీడ్కోలు సమావేశంలో జడ్జి రాచర్ల శాలిని మాట్లాడుతూ తాను చౌటుప్పల్ కోర్టులో బాధ్యతలు స్వీకరించిన 14 రోజుల్లోనే ప్రమోషన్ రావడం ఆనందంగా ఉన్నప్పటికీ ఈ 14 రోజుల్లో ఇక్కడి బార్ అసోసియేషన్ సభ్యులతో ఆత్మీయత అనుబంధం ఏర్పడిందని అందుకు ఒకవైపు బాధగా కూడా ఉందని ఈ 14 రోజుల్లో అందరూ తనపై చూపిన గౌరవ అభిమానాలను, వృత్తిపరమైన సహకారాన్ని ఎన్నడు మర్చిపోలేనని అన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు తాడూరి పరమేష్ మాట్లాడుతూ జూనియర్ సివిల్ జడ్జిగా కేవలం 14 రోజులు మాత్రమే విధులు నిర్వర్తించినప్పటికిని ఎన్నో కేసులను సత్తరమై పూర్తి చేసి అందరి మనల్ని పొందారని, వృత్తిపరమైన సహకారాన్ని అందిస్తూ చక్కటి సలహాలు సూచనలు అందించారని మరికొంత కాలం ఇక్కడ పనిచేస్తుంటే తాము వృత్తి నైపుణ్యాన్ని ఎంతగానో సాధించేవారు అని తెలియజేస్తూ అందుకు బాధగా ఉన్న ప్రమోషన్ మీద వెళు తున్నందుకు సంతోషంగా ఉందని



ఆమె మరెన్నో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షిస్తూ బార్ అసోసియేషన్ తరపున శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బార్ సోసియేషన్ ప్రధాన కార్యదర్శి పడమటి మహిపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు పిట్టల బిక్షమయ్య, సహాయ కార్యదర్శి మక్కాల నరసింహ, స్పోర్ట్స్ సెక్రెటరీ దేశగొని శ్రీశైలం కార్యవర్గ సభ్యులు నకరికంటి జ్యోతి, ఎండి ఖయ్యూం పాషా, పిల్లలమర్రి కిరణ్, మాజీ అధ్యక్షులు, ఎలమోని శ్రీనివాస్, ఉడుగు శ్రీనివాస్ గౌడ్, బాల్యం వెంకట చలపతి, న్యాయవాదులు ముత్యాల సత్తిరెడ్డి, తడక మోహన్, రాధాకృష్ణరావ్, కానుగుల వెంకటయ్య, రాపోలు వేణు, జల్లా రమేష్, జక్కర్తి శేఖర్, చామట్ల జంగయ్య, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లాలో సామాజిక బహిష్కరణ

కామారెడ్డి ఆగస్టు 24 (న్యూస్ వార్)

జిల్లాలోని రామారెడ్డి (రామానుజ) మండల పరిధిలోగల గోకులరావు తండాలో భూ వివాదం కారణంగా ఐదు కుటుంబాలను వెలివేసిన ఘటన వెలుగు చూసింది. తండాలోని గ్రామ పెద్దలు భూ వివాదంలో నెలకొన్న సమస్య కారణంగా అమానుషంగా తమను తండాలో సామాజికంగా బహిష్కరించారని. తండాలోని ప్రజలు ఎవరైనా తమతో మాట్లాడిన, తమకు ఎలాంటి సహాయ సహకారాలు అందించినా వారు 50వేల రూపాయల జరిమానా చెల్లించాల్సి ఉంటుందని తండాలోని పెద్ద మనుషులు గ్రామ ప్రజలను హెచ్చరించడంతో తండాలోని ప్రజలు తమతో సామాజిక సంబంధాలను తెంచుకున్నారని, అనాగరికమైన ఈ చర్య నుంచి తమను రక్షించి. న్యాయం చేయాలని బాధితులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

# చౌటుప్పల్ హైవే పనులు వేగవంతం చేయాలని ఆర్డీవోకు వినతి

చౌటుప్పల్ ఆగస్టు 24 (న్యూస్ వార్ )

చౌటుప్పల్ పట్టణంలో కొనసాగుతున్న జాతీయ రహదారి నిర్మాణ పనులను అధికారులు వేగవంతం చేసి, ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుర్వి యాదయ్య గౌడ్ చౌటుప్పల్ ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయవాడ--హైదరాబాద్ జాతీయ రహదారి మీదుగా నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తాయని అలాగే వలిగొండ, మునుగోడు, నారాయణపూర్, ధర్మోజిగూడెం, గుజ్జ తదితర ప్రాంతాల నుంచి చౌటుప్పల్కు వచ్చేందుకు ప్రజల వినియోగించే ఈ మార్గంలో బ్రిడ్జి, రోడ్డు పనులు కొనసాగుతున్న నేపథ్యంలో ట్రాఫిక్ రద్దీ తీవ్రంగా పెరిగి ప్రయాణికులు గంటల తరబడి ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ సమస్య మరింత తీవ్రమవుతోందని, నిర్మాణ ప్రాంతంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకుని నిర్మాణ ప్రాంతంలో సరైన బారికేడ్లు, హెచ్చరిక బోర్డులు, రాత్రివేళల్లో లైటింగ్, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. బ్రిడ్జి నిర్మాణ పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా, సంబంధిత ఆర్అండ్బీ అధికారుల పర్యవేక్షణలో చేపట్టాలని డిమాండ్ చేశారు. పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం, నాణ్యత లోపాలు లేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కోరారు. రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చౌటుప్పల్లో జరుగుతున్న బ్రిడ్జి, రోడ్డు పనులను పరిశీలించేందుకు ఇప్పటివరకు రాకపోవడం దురదృష్టకరమని విమర్శించారు. అలాగే భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పార్లమెంట్ నియోజకవర్గంలోని ప్రజల సమస్యలను పట్టించుకోకుండా ఢిల్లీకే పరిమితమయ్యారని ఆరోపించారు. ప్రజలు



ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్వయంగా పరిశీలించి పరిష్కరించేందుకు ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్, ఫ్లోర్ లీడర్ కొయ్యడ శేఖర్ గౌడ్, మునుగోడు బీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు నల్పరాజు రమేష్, మండల నాయకులు బోయ శ్రీరాములు, ధర్మోజిగూడెం గ్రామ అధ్యక్షులు బత్తుల సింహాద్రి, నారాయణపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు తెలంగాణ భిక్షం, గుజ్జ గ్రామ శాఖ అధ్యక్షులు సత్తయ్య, నాయకులు పొట్ట జంగయ్య, సుర్వి లింగస్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లేపల్లి రహదారి నిర్మాణం పూర్తి చేయండి



నాంపల్లి ఆగస్టు 24 (న్యూస్ వార్)

నాంపల్లి మండల కేంద్రం నుంచి కొండమల్లేపల్లి వరకు కొనసాగుతున్న రహదారి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతూ సామాజిక వేత్త కర్నాటి శ్రీహరి సోమవారం నాంపల్లి మండల ప్రజావాణిలో ఎంపీడీవో రామకృష్ణ శర్మకు వినతిపత్రం అందజేశారు. రహదారి నిర్మాణ పనులు అసంపూర్తిగా ఉండటంతో ఈ మార్గంలో రాకపోకలు సాగించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని శ్రీహరి తెలిపారు. రహదారిపై కంకర పరిచి ఉండటం వల్ల వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు,ఉద్యోగులు, రైతులు, వ్యాపారులు, ప్రజలు ప్రతిరోజూ ఈ రహదారిపై రాకపోకలు సాగిస్తుంటారని, రహదారి అధ్వానంగా ఉండటంతో వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. దుమ్ము, కంకర కారణంగా ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు. ప్రజల సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి రహదారి నిర్మాణ పనులను వెంటనే వేగవంతం చేసి పూర్తి చేయాలని ఎంపీడీవో రామకృష్ణ శర్మను కోరినట్లు శ్రీహరి తెలిపారు. ప్రజల భద్రత దృష్ట్యా పనులు పూర్తయ్యే వరకు అవసరమైన హెచ్చరిక బోర్డులు, భద్రతా చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# వన మహోత్సవం లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి.

## రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ.

2026:రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం –2026 కార్యక్రమంలో భాగంగా కేటాయించిన లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అటవీ, పర్యావరణ, దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సోమవారం రాష్ట్ర మంత్రి ఛాంబర్ నుండి, హైదరాబాద్ నుండి ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ వినయ్ కుమార్ తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా అటవీ అధికారులతో వనమహోత్సవం– 2026 లక్ష్యసాధనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవదాయ శాఖ మంత్రి మాట్లాడుతూ భావితరాలకు సమతుల్య వాతావరణాన్ని అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 56 శాతం లక్ష్యాలను పూర్తి చేయడం జరిగిందని, కేటాయించిన లక్ష్యాలను 100 శాతం పూర్తి చేయాలని తెలిపారు. శాఖల వారీగా కేటాయించిన లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు సమన్వయంతో కృషి చేసి మొక్కలు నాటి సంరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. లోటు వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా నిర్దేశిత లక్ష్యాలను చేరుకోలేకపోయామని, ఇక నుండి కురిసే వర్షాల నీటిని ఒడిసిపట్టి, నిల్వచేసి సెప్టెంబర్ చివరి వారం లోగా 100 శాతం లక్ష్యాలను సాధించాలని తెలిపారు.

Edited, Printed, Published & Owned by NATAVA KRISHNA RAO, Published from: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255, Telangana, Printed at: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255,Telangana, Editor:NATAVA KRISHNA RAO, Cell: 9440991979,